నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 3 సంచిక: 215 బుధవారం, 27 నవంబర్, 2024 పేజీలు - 4 వెల : 3/-







# రాష్ట్రంలో ఎవరైనా వ్యాపారం చేసుకోవచ్చు



- రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తా..
- రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దు
- అదానీ పెట్టుబడులపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం
- అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉంది
- అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు
- స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించ కూడదని తమ ప్రభుత్వం నిర్ణయించింది

**హైదరాబాద్**

ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నా రని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటిం చిన.. రూ.100 కోట్లు స్వీకరించ కూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో .



## గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి
- బీసీ కులగణనపై డెడికేటెడ్ కమిషన్‌ను కలిసిన కవిత
- బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగంలో చట్ట సవరణలు చేయాలి
- 20 డిమాండ్లతో 35 పేజీల నివేదికను బూసాని వెంకశ్వరరావుకు అందజేత

**హైదరాబాద్**

బీసీలకు సంపూర్ణ న్యాయం చేయాలన్న డిమాండ్‌పై భవిష్యత్తులో గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగంలో చట్ట సవరణలు చేయాలని సూచించారు. హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి కులగణన డెడికేటెడ్? కమిషన్ ఛైర్మన్? బూసాని వెంకటేశ్వరరావును -



## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవిస్

- డిప్యూటీ సీఎంలుగా ఆ ఇద్దరు..
- ఏక్‌నాథ్ షిండే సీఎం కావడం వల్ల బీఎంసీ ఎన్నికల్లోనూ, ఇతర మున్సిపల్ ఎన్నికల్లోనూ లాభదాయకంగా ఉంటుంది
- మహారాష్ట్రలో ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## పెరిగిన రియల్ వ్యాపారం

- స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక
- అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయి
- రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు



**హైదరాబాద్**

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ - మిగతా3లో



## రాజ్యసభలో గందరగోళం

- అదానీ వ్యవహారంపై చర్చకు పట్టుపట్టిన విపక్షాలు..
- అదానీ అవినీతి అంశంపై చర్చించాలని ఆయన పట్టుపట్టారు
- అదానీ అవినీతి అంశం దేశాన్ని ప్రభావితం చేస్తోంది
- అదానీకి ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుగా నిలుస్తున్నారు


# బీ కేర్‌ఫుల్

- సోషల్ మీడియాలో అలాంటి పోస్టులు షేర్ చేస్తే చిప్పకూడే
- సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టేవారిపై పోలీసుల ఫోకస్
- వివాదాస్పద వ్యాఖ్యలు చేసేవారిపై నిఘా




**హైదరాబాద్**

ఆధునిక సమాజంలో మాటలకంటే సెల్‌ఫోన్ మీటలే ప్రమాదకరంగా మారుతున్నాయి. ఫోన్ చేతిలో ఉంది కదా అని సోషల్ మీడియాలో అవసరం లేకున్నా అనాలోచితంగా అసభ్యకర పోస్టులను, వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ ఆ రోజుకి ఆనందం పొందుతున్నప్పటికీ చివరకు కటకటాలపాలవుతున్నారు. చట్టాలు ఏం చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంతో పాటు తప్పుడు పోస్టులు -



## మంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు

- దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది.
- 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశం
- పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం

## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు



- ప్రజల కోసం కాదు.. మండిపడ్డ కేటీఆర్
- లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు
- వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు

**మానుకోట**

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. గిరిజన, దళిత, -

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జయరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్లే ప్రత్యేక తెలంగాణ వచ్చిందని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని ముందునబెట్టుకుని మనం రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. ఆయన రాజ్యాంగం రాయడం మూలంగానే ప్రజలందరూ ప్రతి మనిషికి సేవా దృక్పథం గాని మనుషుల్లో ఐక్యత గాని మనిషి మనిషి కలయిక గాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం వల్ల మనకు పొందినయని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగం వలన ప్రజలకు కుల మతాలకు అతీతంగా అన్ని సమాన హక్కులను కల్పించి ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి అందరూ అర్పించాలని ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా తెలిపారు. ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన పేరు వింటేనే ప్రపంచ దేశాలన్నీ భయపడతాయని ఆయన వివరించారు. భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం అందరిలో ఆయన ఆశయ సాధనాలకు కృషి చేయాలని తెలిపారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 75 వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పమ్మల దుర్గాప్రసాద్ అధ్యక్షతన 75 వ రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రూపేష్ గారు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్పీ గారి చేతుల మీదుగా భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఈ దేశ పరిపాలన కొనసాగుతుందని ప్రజలకు రాజకీయంగా ఆర్థికంగా అవకాశాల్లో కూడా సమ భాగం కావాలని రాజ్యాంగాన్ని అందరూ చదవాలని సూచించడం జరిగింది. భారత రాజ్యాంగం రచించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచనల మేరకు అందరూ ఆ యొక్క పుస్తకాన్ని చదివి ఆయన చెప్పిన విధంగా నడుచుకోవాలని ఆయన తెలిపారు. రాజ్యాంగం వల్లనే దేశం సుభిక్షంగా ప్రశాంతంగా ప్రజలు ఉంటున్నారంటే దానికి మూల కారణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే ప్రజలు నిత్యం రాజ్యాంగాన్ని చదవాలని వాటిలో హక్కులను అధికారాలను పొందాల్సిన బాధ్యత ప్రతి పౌరుల మీద ఉండాలని ఆయన తెలిపారు.రాజ్యాంగ విలువలకు కట్టుబడి అందరూ జీవించాలని దేశ సమగ్రత ఐక్యతను ప్రతి ఒక్కరూ చాటాలని ఈ సందర్భంగా తెలపడం జరిగినది. రాజ్యాంగ వజ్రోత్సవాలు నేటి నుంచి జనవరి 26 వరకు నియోజకవర్గ మండలాల వారీగా గ్రామ గ్రామాన ఈ వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని రాజ్యాంగం ఇంటింటా ఉండి వివిధ ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగినది. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి రామారావు పోటీ పరీక్షలకు కన్వీనర్ కే కృష్ణ కుమార్, మరియు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ మెంబర్ దుర్గాప్రసాద్, అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపూర్ జగన్, గౌరవ పెద్దలు కోటయ్య నాగయ్య అనంతరం, విజయరావు బొక్కన్న రాజు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సునీత, ఎక్స్ ఎంపీ పీ అశోక్ ప్రధాన కార్యదర్శి సంచుల ప్రవీణ్, జోగుల రాజు మహిళలు, మేధావులు కళాశాల విద్యార్థులు విద్యార్థినీలు స్టడీ సర్కిల్ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది. నాటి నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే ఏమిటి అనేది చిన్న పుస్తకాల్లో చదువుకున్న వారు చాలామంది ఉన్నారు కానీ. వస్తాం ఈ యొక్క స్టడీ సర్కిల్ నుండి వచ్చినటువంటి పుస్తకాలను అంబేద్కర్ ఆశయ సాధన కోసం చదివి , ఆయన చేసిన సేవలలో అడుగుజాడలలో అందరూ నడుచుకోవాలని సూచించారు.

# చెందిప్ప మరకత శివాలయంలో సీత ప్రయాణం కృష్ణతో చిత్ర యూనిట్ ప్రత్యేక పూజలు



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్‌బీ శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సీత ప్రయాణం కృష్ణతో చిత్ర యూనిట్ సభ్యులు మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత డా. రోజా భారతి మాట్లాడుతూ 2025 జనవరిలో విడుదల కాబోతున్న పోస్టర్ ను ఆలయ ఆవరణలో శివుని ఆశీస్సులతో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. చిత్ర యూనిట్ ను ఆలయ కమిటీ శేష వస్త్రాలతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర్ స్వామి, గౌరవాధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి, లీలావతి, గోపాల్, ప్రమోద్ ఉన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.%ా%. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ కార్మిక చట్టాలను మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దమని పేర్కొన్నారు. పరిశ్రమలు తెలియకొద్దీపరసములో పనిచేస్తున్నటువంటి కార్మికులకు వేతనాలు తగ్గించి ఇవ్వడం ఇష్టానుసారంగా చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగంలో చేరినటువంటి కార్మికుడికి ఇష్టాను సారంగా తీసివేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వారికి తోచిన వేతనాలు వారు ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ధర్నాలు చేయక తప్పదని రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు తెలిపారు. సంగారెడ్డికి పక్కనే ఉన్నటువంటి తోషిబా ఫ్యాక్టరీలో సిఐటియు అభ్యర్థులే అధ్యక్షులు ఉన్నారు కానీ ఆ యొక్క ఫ్యాక్టరీలో జరుగుతున్న దొంద వైఖరి విధానాలను సిఐటియు వారు కూడా ఆపలేకపోతున్నారని కార్మికులు తెలిపారు. సిఐటియు చేస్తున్నటువంటి పనులను కూడా కార్మికులు వ్యతిరేకిస్తున్నారు కానీ చెప్పలేకపోతున్నారు ఇలాంటి అప్పుడు సిఐటియు జిల్లా నాయకులు మాట్లాడి వారి యొక్క తప్పుడు విధానాలను అరికట్టాలని కార్మికులు తెలిపారు. ప్రతిసారి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విధానాలు తప్పు ఉంటే సరిపోదు ఇక్కడ జిల్లాలో ఉన్నటువంటి సిఐటియు నాయకులు ఏం చేస్తున్నారు అనేది చూసుకోవాలని కూడా వారు నిర్ణయించారు. ఇస్తానుసారంగా పెర్మనెంట్ చేయడం ఇస్తా సార్ రంగా డ్రస్సులు ఇవ్వడం ఇస్తానుసారంగా రెగ్యులరైజ్ విధానాలను తీసుకురావడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇక తోషిబా క్యాంటీన్ కు వెళితే అన్నం తినడం కష్టంగా ఉంది. టిఫిన్ మాత్రం ఎవరు తినకుండా ఎవరు టిఫిన్ వారే తెచ్చుకుని తింటున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో టిఫినీ తినవలసి వస్తుందని కార్మికులు చెబుతున్నారు. మా యొక్క సమస్యలు తీర్చాలని ముందు సిఐటియు కార్యకర్తలకు కార్మికులు విజ్ఞప్తి చేశారు.

# తారా కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం




సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా సదాశివపేట తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో 75 వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రపంచ రాజ్యాంగాలలో కంటే భారత రాజ్యాంగము అతి పెద్దది మరియు విశిష్టమైనదని, దీనిని భారత ప్రజలే రూపొందించుకొని తమకు తాము ఆమోదించుకొన్నారని తెలిపినారు. దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలన్నింటినీ క్షుణంగా వివరించిన రాజ్యాంగము ప్రపంచంలో భారత రాజ్యాంగమేనని, ఈ రాజ్యాంగం ప్రకారం భారతదేశము ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన ప్రజాస్వామ్య దేశంగా తన మనుగుడను కొనసాగించగలుగుతున్నదని తెలిపినారు. భారత రాజ్యాంగము ప్రజలకి స్వేచ్ఛ, సమానత్వము, సౌభ్రాతత్వం, ప్రాథమిక హక్కులు, విధులు వంటి వాటిని కల్పించిందని, వాటిని ఆచరిస్తూ ప్రజలు తమ విధులను నిర్వర్తించడానికి కృషి చేస్తున్నారని తెలిపినారు. సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా మార్పులు, చేర్పులను చేయుటకు భారత రాజ్యాంగం అవకాశాన్ని కల్పించిందని, దానికి అనుకూలంగా భారత దేశము అభివృద్ధిని సాధిస్తూ ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఒకటిగా నిలిచిందని తెలిపినారు. భారత ప్రజల ఆశయాలు లక్ష్యాలను భారత రాజ్యాంగము ప్రతిబింబిస్తుందని ఎటువంటి రాజ్యాంగాన్ని నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క కృషిని కొనియాడడం జరిగింది విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని రాజ్యాంగ విలువలను ఆచరిస్తూ భవిష్యత్తు తరానికి అందించే బాధ్యత యువతరా నిదేనని తెలిపినారు. అనంతరం క్విజ్ వకృత్వ వ్యాసరచన విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు రాజనీతి శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేయడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ జోష్న డాక్టర్ వాణి, అధ్యాపక బృందము డాక్టర్ వాణి, డాక్టర్ అనురాధ, ఇతర అధ్యాపక బృందము, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్ లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు) రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు భారత ప్రభుత్వము 2015 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 వ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగం ఆమోదించిన రోజైన 1949 నవంబర్ 26ను పురస్కరించుకొని దేశవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలు అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే హుస్సేన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని రాజ్యాంగం కల్పించిన సామాజిక ఆర్థిక రాజకీయ అవకాశాలన్నింటిని విద్యార్థులు అవగాహన చేసుకుని సమాజాన్ని చైతన్య పరచడంలో ముందుండాలని ఆకాంక్షించారు రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కే రాజా గౌడ్ మాట్లాడుతూ మన రాజ్యాంగ ప్రవేశికలో చెప్పినట్టు భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగ తీర్చిదిద్దడంలో విద్యార్థులు మరియు అధ్యాపకుల యొక్క పాత్ర అమూల్యమైందని చెప్పారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గణపతి .డాక్టర్ మల్లేశం .సురేందర్.వెంకటేశ్వర .శరత్ రెడ్డి .దేవదాస్ .మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ రవికుమార్. పుల్కల్ మారుమూల గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు మంగళవారం నాడు పుల్కల్ మండల పరిధిలోని కోదూరు ఎక్స్ రోడ్ నుండి కొండారెడ్డిపల్లి గ్రామం వరకు రూ. 4.69 కోట్ల నిధులతో బీటీ రోడ్డును మంజూరు చేస్తూ ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల అభివృద్దె ద్వేయంగా తమ కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలుగా పాలించిన పాలకులు ఆందోల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విపులమయ్యారన్నారు బి ఆర్ ఎస్ నాయకులు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కోసమే పని చేశారన్నారు కానీ తమ పార్టీ అలా కాకుండా ఆందోల్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతామన్నారు అంతేకాకుండా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామన్నారు తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు కావున ఇతర పార్టీల నాయకులు తమ పార్టీపై తమపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు దమ్ము ధైర్యం ఉంటే నేరుగా తమతో చర్చలు జరపాలన్నారు తాము చర్చలకు ఎక్కడికి రావాలన్నా తాము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు ప్రజలకు తమ ముఖం చూపలేని బి ఆర్ ఎస్ నాయకులు తమ పార్టీ పట్ల తమ పట్ల అసత్య ఆరోపణలు చేస్తే వారు ఎంతటి వారైనా సహించేది లేదన్నారు ఇకనుండి అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుర్గారెడ్డి ,జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయకుని గోవర్ధన్ ,సీనియర్ రామ్ చంద్రారెడ్డి. లక్ష్మారెడ్డి, చోటా కూర్ మండల అధ్యక్షుడు నత్తి దేశ రత్, తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ లిస్ట్ జాబితా పై సమావేశం నిర్వహించిన ఎంపీడీవో వెంకయ్య గౌడ్



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్‌శంకర్పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని మంగళవారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ జాబితాలో మార్పులు చేర్పుల విషయంపై సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్ లిస్ట్ ఫైనల్ పబ్లికేషన్ లిస్ట్ ఈనెల 30 తారీఖున ఎంపీడీవో కార్యాలయం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, పార్టీల తరఫున వెంకన్న, పొడవు శ్రీనివాస్, మల్లేష్, చంద్రయ్య, పాల్గొన్నారు.

# లక్ష్యం సాగర్ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం.... సంగారెడ్డి జిల్లా కంది మండలం లక్ష్యంసాగర్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో రాజ్యాంగ దినోత్సవం కు సంబంధించిన చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అవునా కావున మాకు ఈ కార్యక్రమంలో హెచ్ఎం లీలావతి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం 75 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మనము రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవడం జరిగినదని ఆమె విద్యార్థులకు తెలిపారు. రాజ్యాంగం అంటే ఏమిటి అనేది విద్యార్థులకు పీఠిక ప్రతిజ్ఞ నిర్వహించారు రాజ్యాంగంలో రాసినటువంటి ఉన్నటువంటి ఉద్దేశాలు ఏమిటని వ్యాసరచన పోటీలు నిర్వహించి చిత్రలేఖలను విద్యార్థులకు తెలిపి ఆదర్శంగా నిలిచారు. అంబేద్కర్ లేకుంటే మన రాజ్యాంగం ఉండేది కాదని ఆమె అంబేద్కర్ కష్టపడి రాజ్యాంగం రాయడం వలన మనం ఈ చదువుకునే దుస్థితి వచ్చి ఉద్యోగాలు రావడం మీరు కూడా అనుష్క చదువుకొని పెద్ద ఉద్యోగాలు చేయవలసి వస్తుందని ఆమె వివరించారు.



# విద్యతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యం, రూలర్.ఎస్సైమురళి



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు)మెదక్ రూరల్ : విద్యతో మూఢనమ్మకాల నిర్మూలన సాధ్యమని ఎస్సై మురళి , సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ రూరల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాచపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళల రక్షణ- వ్యక్తిత్వ వికాసం- సైన్సు- మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎస్సై మురళి, ఉప్పులేటి నరేష్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని. దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్యవివాహాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు,

విజయనగరం జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నగారా మోగింది. ఈ నెల 28న ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. ఈ నెల 4న నోటిఫికేషన్ విడుదల చేసి, 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. షెడ్యూల్ విడుదల కావడంతో నేటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. వైసీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై శాసన ఈ ఏడాది జూన్‌లో మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. రఘురాజు భార్య సుధ ఎన్నికలకు ముందు టీడీపీలో చేరడం, టీడీపీ నేతతో కలిసి రఘురాజు ఓ కార్యక్రమంలో పాల్గొన్నారన్న కారణాలతో ఆయనపై వేటు వేశారు.

# ఫిబ్రవరి 15 సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి




చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి నవంబర్ 26 డిసెంబర్ 3న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాను విజయవంతం చేయండి జి ఎస్ ఎస్ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ డిసెంబర్ 3వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి ఫిబ్రవరి 15ను దేశవ్యాప్తంగా సెలవుదినంగా ప్రకటించాలని, భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్లో బంజారా భాష గోర్ బోలిని చేర్చాలని, భారతదేశ అంతట శ్రీహతిరాం బావోజీ ఆస్తులన్నిటికీ రక్షణ కల్పించాలని, బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ తపస్వి రామ్ రావ్ మహారాజ్ గారికి భారతరత్న ప్రకటించాలని నిర్వహించే దర్న కార్యక్రమంలో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ అన్నారు

# దాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి...



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి( ఆంజనేయులు) మెదక్ జిల్లా కొల్చారం మండలం మంగళవారం పోతన శెట్టిపల్లి గ్రామంలోని ఐకెపి వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలోని సత్యసాయి రైస్ మిల్ మరియు కేజీవీబీ పాఠశాలలో వంటగదిని ,వంటలను వండే వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేసి,రైతులకు సత్వరమే వారి అకౌ%శీ%ట్లలో డబ్బులు జమ చేయాలన్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండాలని ఆదేశించారు. ధాన్యం తరలింపులో మిల్లర్ల అలసత్వాన్ని సహించమన్నారు. ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ లో ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మిల్లర్లు సహకరించాలన్నారు. పౌష్టిక ఆహారాన్ని అందించాలి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు,ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు పట్లు లేకుండా చూడాలన్నారు. వంట గది,వంట సామగ్రిని ఎపుడు శుభ్రంగా ఉంచాలని,కేజీవీబీ పాఠశాల సిబ్బందికి సుంచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**– రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధుల మంజూరు**

**– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలన వారోత్సవాలలో భాగంగా సి ఆర్ ఆర్ పథకం ద్వారా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల పరిధిలో నూతన రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల 86 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నందిగామ నుండి బానూరు గ్రామం వరకు కోటి రూపాయలు అంచనా వేయడంతో నిర్మించి తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన అభివృద్ధి పనులకు రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం నందిగామ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 50వేల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, గోపాల్,. శ్రీశైలం యాదవ్, ఎంపీడీవో యాదగిరి, పంచాయతీరాజ్ విభాగం డి ఈ సురేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు సలహాలు, సూచనలు



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని నీలం మధు క్యాంపు కార్యాలయంలో మంగళవారం పలువురు కళాకారులను కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా విజయోత్సవాలను ఊరురా చేరవేసే సాంస్కృతిక బృందానికి అయన పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కారణ్యక్రమంలో స్థానిక నాయకులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్ : బీజేపీ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్లే ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.


# క్రమశిక్షణతో దేనినైనా సాధించగలం

**– 76వ ఎన్ సీసీ దినోత్సవంలో గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ ఎస్ రావు ఉద్బోధ**








పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్: క్రమశిక్షణతో కూడిన దేశంలో మనం ఏ మైలురాయినైనా అధిగమించగలమని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు ఉద్బోధించారు. జాతీయ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసీ) 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్ రావు మాట్లాడుతూ, ఎన్ సీసీ నినాదమైన ఐక్యత, క్రమశిక్షణతో క్యాడెట్లు ప్రతి అంశంలో రాణించగలుగుతారని, ఎందుకంటే వారు క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం వంటి లక్షణాలను కలిగి ఉంటారన్నారు. ఈ క్రమశిక్షణ వారి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి బలం, ధైర్యం, ఓర్పును అందిస్తాయని చెప్పారు. మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు కృషి చేస్తున్నందున, తక్కువ తలసరి ఆదాయం సవాలు పరిష్కరించే దిశగా ఎన్ సీసీ క్యాడెట్లు తాము సమకూర్చుకున్న జ్ఞానంతో కృషిచేయాలని, పౌరుల జీవన ప్రమాణాలను పెంపొందించాలని ప్రొఫెసర్ రావు పిలుపునిచ్చారు. ఎన్ సీసీ క్యాడెట్ గా తన అనుభవాలు, క్యాంపు, అక్కడి భోజన వసతి సౌకర్యాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. తొలుత, ఈ వేడుకలు ఎన్ సీసీ జెండా వందనంతో పాటు క్యాడెట్ల ఖచ్చితత్వం, క్రమశిక్షణ, అంకితభావాన్ని ప్రదర్శించే కవాతుతో ప్రారంభమయ్యాయి. దీని తర్వాత పర్యావరణ ప్రాముఖ్యతను చాటిచెప్పేలా కొన్ని మొక్కలను నాటారు. ఈ ఉత్సవాలలో ఆధునిక సృజనాత్మకతతో గొప్ప సంప్రదాయాలను మిళితం చేసి ప్రేక్షకులను కట్టిపడేసే ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉన్నాయి. నేపాల్లో జరిగిన ఎన్ సీసీ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ (వైఎల్ పీ)లో పాల్గొన్న గీతం విద్యార్థిని, క్యాడెట్ అండర్ ఆఫీసర్ మహిత కొండూరిని ప్రొఫెసర్ రావు సత్కరించి. ఒక కోటు, మొక్కను అందజేశారు. ఆమె, తన ప్రతిస్పందనలో నేపాల్ కు తన ప్రయాణం, అక్కడ రోజువారీ నిర్వహించిన సాహసోపేతమైన కార్యక్రమాలను వివరించడంతో పాటు, ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్ సీసీ క్యాడెట్ ప్రధాన లక్షణాలను జూనియర్ అండర్ ఆఫీసర్ అబ్దుల్ హదీ షరీఫ్ వివరించగా, క్యాడెట్ సంహిత వందన సమర్పణ చేశారు. ఈ వేడుకలలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి, ఎన్ సీసీ కేర్ టేకర్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు అక్రమ నిర్మాణాల కూల్చివేత



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం గ్రామపంచాయతీ పరిధిలో రెండవ రోజు అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో నవ్య కాలనీలో మంగళవారం %+%o2 అనుమతి తీసుకుని ఐదంతస్తుల భవన నిర్మాణం చేపట్టడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి అనుమతి లేకుండా నిర్మించిన భవనాలను కూల్చివేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా డాటా ఎంట్రీలిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు) మెదక్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో సర్వే డాటా ఎంట్రీని పరిశీలించారు. ఆపరేటర్లకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్వే డాటా ఎంట్రీని పకడ్బందీగా చేయాలని ఏలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ప్రతి దరఖాస్తును ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఎంట్రీ చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే ఉన్నతాధికారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మెదక్ ఎమ్మెల్యే సహకారం తో కట్రియల్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



తూప్రాన్, రామాయంపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా రామాయంపేట మండలం కట్రియల్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సాకారంతో 1.గొల్ల మల్లేష్ యాదవ్ 60,000, 2.కంది అంజిరెడ్డి 60,000, 3. గౌరి యాదగిరి 58,000,రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కట్రియల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి సోమవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందించి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బిల్లం మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దృగల కుమార్ గడీల నగేష్,దృగల రాజు, చింతం సత్యం,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బిల్లం మహేందర్ రెడ్డి ఆర్థిక సాయం...

తూప్రాన్, రామయంపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రామయంపేట మండలం కట్రియల్ గ్రామానికి చెందిన రాజయ్య ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకొని వారి కుటుంబానికి తన సొంత నిధులతో బిల్లం మహేందర్ రెడ్డి అండగా నిలిచారు, మండలంలోని కట్రియాల్ గ్రామానికి చెందిన రాజయ్య మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ కమిటీ అధ్యక్షుడు బిల్లం మహేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యం, 2 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, గ్రామంలో తన వంతు సహాయంగా పేదవారికి అండగా నిలుస్తున్న బెల్లం మహేందర్ రెడ్డి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నరాని పలువురు హర్షం వ్యక్తం చేశారు,



# రాష్ట్రంలో ఎవరైనా వ్యాపారం చేసుకోవచ్చు

-మొదటిపేజీ తరువాయి

అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.



**తహతహలాడుతున్న కేటీఆర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు.

**ఢిల్లీ టూర్‌పై క్లారిటీ..**

తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు.

**అవసరమైతే ఎన్ని సార్లు అయినా..**

అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు.

# అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు..

-మొదటిపేజీ తరువాయి

పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద



ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీ కేర్‌ఫుల్




-మొదటిపేజీ తరువాయి

పెడితే ఎలాంటి కేసులు నమోదు చేయవచ్చో తెలుసుకుందాం. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే : నల్గొండ జిల్లాకు చెందినటువంటి ఓ యువతి ఏపీ ముఖ్యమంత్రి కుటుంబసభ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సదరు యువతి వాడుతున్న ఫేస్‌బుక్ అకౌంట్?కు తన సోదరుడి సెల్?ఫోన్ నంబరు లింకై ఉండటంతో ఆ రాష్ట్ర పోలీసులు ఇటీవల గ్రామానికొచ్చి అతడిని అరెస్టుచేసి తీసుకెళ్లారు. ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే ఆలోచనలో ఉన్న ఆ యువకుడి భవిష్యత్తు ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది." భవిష్యత్ అంధకారం : ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై పాలక, ప్రతిపక్ష పార్టీల సోషల్‌మీడియా టీమ్‌లు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఆ పోస్టులను చూసి స్పందిస్తున్న కొందరు తమ పార్టీ, నాయకుడిపై అభిమానం చాటుకోవాలన్న తపనతో విచక్షణ మరచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. అనవసర విషయాల్లో తలదూర్చి ఆపద కొనితెచ్చుకుంటున్నారు.

**కేసులతో నష్టమిలా :**

చదువులు, ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్లేవారు పోలీసుల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాన్ని (ఎన్‌వోసీ) తీసుకోవాలి. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినప్పుడు హిస్టరీ ప్రొఫైల్ తీస్తారు. ఏవైనా కేసులుంటే ఎన్‌వోసీ ఇవ్వరు.

ఒక్కసారి కేసు నమోదైందంటే వారిపై పోలీసుల నిఘా ఉంటుంది. దీనివల్ల పిల్లల తల్లిదండ్రులకూ ఇబ్బందే. కేసులు నమోదైతే వారు దొరకనిపక్షంలో కన్నవారిని స్టేషన్‌కు తీసుకొస్తారు.

సోషల్? మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా, అసత్య ప్రచారాలు చేసినా లైకులు కొట్టినా అంతే సంగతులు. పోలీసు యంత్రాంగం చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది.

సోషల్ మీడియాలో ఇలా చేయడం నేరం : ఉద్దేశపూర్వకంగానో లేదా దురుద్దేశంతో సోషల్? మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడకూడదు. ఇలాంటి సమాచారాన్ని ప్రజలకు షేర్ చేయవద్దు. జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేయకూడదు. క్షణికానందం కోసం రాజకీయ నాయకులు, ప్రత్యర్థులు, విరోధులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే జీవితం అంధకారమవుతుంది.

**చట్టాలు, శిక్షలు :** భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), ఐటీ చట్టం, సైబర్ క్రైమ్స్? యాక్ట్? ప్రకారం ఫేక్, మార్ఫింగ్ చిత్రాలు, వీడియోలు వ్యాప్తి చేసి, అవతలి వ్యక్తుల వ్యక్తిత్వ హననానికి పాల్పడినట్లయితే

67 ఆఫ్ ఐటీ చట్టం కింద కేసు
నేరం రుజువైనట్లయితే మూడేళ్ల జైలుశిక్ష
జరిమానా రూ.5 లక్షలు
అసభ్యకర పోస్టులు పెట్టినట్లయితే
67 ఏ ఆప్ ఐటీ చట్టం కింద కేసు
5 ఏళ్ల పాటు జైలు శిక్ష
రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం
ప్రముఖ వ్యక్తుల పేర్లతో (ఇంపర్సన్)
66డీ ఆప్ ఐటీ చట్టం కింద కేసు
3 ఏళ్లు జైలు శిక్ష
లక్ష రూపాయల జరిమానా
తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి
బీఎన్ఎస్(భారత న్యాయ సంహిత) చట్టంలోని 336(4) సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు.
సమాజంలో సంఘాలు, సమూహాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినట్లయితే
భారత న్యాయ సంహిత చట్టంలోని 356(2) సెక్షన్‌తోపాటు పరువునష్టం కింద కేసులు నమోదు చేసే అవకాశం
జుగుప్సాకరంగా ఉన్న ఫొటోలు, వీడియోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే
ఎలక్ట్రానిక్స్ ఎవిడెన్స్‌గా పరిగణించి భారత న్యాయ సంహిత చట్టంలోని 353(2) సెక్షన్ కింద కేసు.

పోలీసులు ఏం చెబుతున్నారంటే? : చేతిలో సెల్?ఫోన్? ఉంది కదా అని ఏవి పడితే అవి వైరల్ చేయకూడదు. అవమానకర, అసభ్యకర సమాచార మార్పిడికి అడ్మిన్లే బాధ్యులు. ఈ విషయాల్లో పిల్లలు భాగస్వాములు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. పదే పదే తప్పుడు సోషల్? మీడియా పోస్టులు పెడితే రౌడీషీట్, సస్పెక్ట్ షీట్, సైబర్ బుల్లీస్ షీట్?ను తెరుస్తారు. ఇవి ఒకసారి ఎవరిపైనైనా నమోదైతే ఉపసంహరించడం అంత సులువు కాదు.

## అదానీ 100 కోట్ల విరాళాన్ని తిరస్కరించిన సీఎం రేవంత్..

**వాటి సంగతేంటని నిలదీసిన హరీశ్‌రావు**



యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## గల్లీ నుంచి దిల్లీ వరకు పోరాటం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి



ఆమె కలిశారు. 20 డిమాండ్లు, 35 పేజీల నివేదిక : ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గట్టు రామచంద్రరావు, వి.ప్రకాష్, బీసీ సంఘాల నేతలు, జాగృతి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బీసీ సంఘాల నాయకులు, శ్రేణులు తరలివచ్చారు. బీసీ సంఘాలు, జాగృతి, యునైటెడ్ ఫులే ఫ్రంట్ ఆధ్వర్యంలో సమగ్ర అధ్యయనం చేసి రూపొందించిన 20 డిమాండ్లతో కూడిన 35 పేజీల నివేదికను కమిషన్‌కు సమర్పించారు. కామారెడ్డి డిక్లరేషన్? అమలు : కవిత మీడియాతో మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ సంబంధించి ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక బీసీ సంఘాలు, మేధావులు ఇచ్చిన సూచనలు అమలుకు నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 11 మాసాలు కాలయాపన చేసిందని ఆక్షేపించారు. ఈ డెడికేటెడ్ కమిషన్? స్వతంత్రంగా పనిచేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేక కార్యాలయం, మానవ వనరులు, సామగ్రి ఇవ్వకుంటే ఆ కమిటీ ఎలా పనిచేస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుల గణనపై నెల రోజుల్లో నివేదిక అంటే ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. ఫ్రిజ్?లు, కూలర్లు ఎందుకు? : దయచేసి కమిషన్ పూర్తి స్వతంత్రంగా పనిచేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని సూచించారు. కులగణనకు చట్టబద్ధత కల్పించాలని, రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కుల గణన కోసం ఇళ్లకు వెళుతున్న సర్వే సిబ్బంది కుటుంబాలను ఫ్రిడ్జ్?, కూలర్ ఉందా? అని అడగాడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. హైదరాబాద్‌లో ఇప్పటికీ 70 శాతం స్టిక్కర్లు వేయని ఇళ్లు ఉన్నాయని ప్రస్తావించారు. 90 శాతం సర్వే పూర్తైందన్న ప్రభుత్వం ఆ డేటా కంప్యూటరీకరణ చేసిందా? అని కవిత ప్రశ్నించారు.

## పెరిగిన రియల్ వ్యాపారం

-మొదటిపేజీ తరువాయి

పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది.అక్టోబర్ నెలలో రంగారెడ్డి 43 శాతం, మేడ్చల్-మల్కాజిగిరి 41 శాతం, హైదరాబాద్ 16 శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇండ్ల విక్రయాలు బలంగా ఉన్నాయి. 59 శాతం గృహాలు రూ. 50 లక్షల కంటే తక్కువ ధరకు విక్రయించారు. అలాగే ప్రీమియం ఇళ్ల కొనుగోలుపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఆస్తుల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 36 శాతం పెరిగాయి. దీంతో పాటు పెద్ద ఇళ్లకు అంటే 2 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఇండ్లకు డిమాండ్ పెరిగిందని ఈ సంస్థ తెలిపింది. వీటి రిజిస్ట్రేషన్లలో 12 శాతం పెరిగిందని పేర్కొంది. ఇది గత సంవత్సరంలో 11 శాతంగా ఉందని వెల్లడించింది. హైదరాబాద్‌లో రెసిడెన్సియల్ ప్రాపర్టీల సగటు ధర కూడా అక్టోబర్‌లో 7 శాతం పెరిగింది. సంగారెడ్డిలో 13 శాతం పెరుగుదలలో నమోదైంది. ఆగస్టు నెలలో హైదరాబాద్ లో 6439 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటి విలువ రూ.4043 కోట్లు. గతేడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు 17 శాతం పెరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలల్లో 54,483 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. తాజా లెక్కలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు తగ్గలేదని అర్థమవుతోంది.గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెన్సీ అన్ రాక్ ప్రకటించింది. 2023 - 2024 ప్రథమార్థంతో పోల్చితే 2024 - 25 మొదటి ఆరు నెలల్లో ఇళ్ల ధరలు 37 శాతం పెరిగాయని అన్ రాక్ విశ్లేషించింది.

# ఆ గ్రామంలో భయం... భయం

**వరంగల్ :** కొన్ని ఘటనలు చూస్తే భయపడతాం.. మరికొన్నింటిని చూస్తే జాగ్రత్తపడతాం.. ఇంకొన్నింటితో ఉద్వేగానికి లోనవుతుంటాం. కానీ ఈ ఘటన చూస్తే ఊరే ఉలిక్కిపడింది. ఏం కీడు జరగనుందోనని గ్రామస్థులు భయపడుతున్నారు. అసలు అది మానవ తప్పిదమా.. ప్రకృతి పంపిన సంకేతామా.. అని జనాలు ఆలోచిస్తున్నారు. అసలు ఆ ఘటన దేనికి సంకేతమని బుర్రలు బద్దలుకొట్టుకుంటున్నారు. ఇంతలా ఏం జరిగిందీ అంటే.. ఏకంగా దేవుడికి మంటలంటుకున్నాయి. విగ్రహం మొత్తాన్ని అగ్ని దేవుడు ఆవహించాడు. ఉగ్రరూపంతో అగ్ని జ్వాలలు ఎగిసిపడుతుండటం చూసి జనాలు హతాశులయ్యారు. భయంతో వణికిపోయారు. ఈ అపశ్రుతి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంబటిపల్లిలోని శ్రీ అమరేశ్వరాలయంలో జరిగింది.తెలంగాణలోని జైశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లి గ్రామంలో ఓ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో హనుమాన్ విగ్రహాన్ని దగ్ధం చేయడంతో గ్రామం మొత్తంగ్రాభ్రాంతికి గురైంది. ఆలయంలోని గర్భగుడిలో విగ్రహాన్ని దహనం చేసిన ఘటన మిస్టరీగా మిగిలిపోయింది. మంటలు ఎలా చెలరేగాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో, అగ్నిప్రమాద ఘటనను కొందరు అవాంఛనీయంగా భావిస్తున్నారు. హనుమాన్ విగ్రహాన్ని దగ్ధం చేయడంతో గ్రామస్తులంతా ఆందోళన చెందుతున్నారు. హనుమంతుడు మమ్మల్ని రక్షించేవాడని ప్రజలు చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఆయన విగ్రహాన్ని దహనం చేయడం గ్రామానికి అశుభమని ప్రజలు భయపడుతున్నారు.ఘటన మహదేవ్‌పూర్ మండలం అంబటిపల్లిలో చోటుచేసుకుంది. మంటలు చెలరేగడంతో హనుమంతుని విగ్రహం దగ్ధమైంది. మంటలు మొత్తం విగ్రహానికి వ్యాపించాయి. సమాచారం ప్రకారం.. గ్రామంలోని అమరేశ్వర ఆలయ సముదాయంలో హనుమంతుని విగ్రహం ఉంది. ఏమైందో తెలియదని, 3 రోజుల క్రితం హనుమంతుడి విగ్రహానికి మంటలు అంటుకున్నాయని ప్రజలు తెలిపారు. హనుమాన్ విగ్రహం మొత్తం మంటల్లో చిక్కుకుంది.హనుమాన్ విగ్రహం మంటల్లో కాలిపోవడం చూసిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ విజయం సాధించలేకపోయారు. క్రమంగా విగ్రహం మొత్తం మంటల్లో చిక్కుకుని గర్భగుడి అంతా పొగతో నిండిపోయింది. ఈ అగ్నిప్రమాదం ఎలా జరిగిందో ఎవరికీ తెలియదని ప్రజలు అన్నారు. అగ్ని ప్రమాదం తర్వాత అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు గుడి గర్భగుడిలో మంటలు ఎలా చెలరేగాయి అని జనాల్లో ఇవే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విగ్రహంపై మంటలు ఎలా వ్యాపించాయి? ఎవరికీ ఏమీ అర్థం కావడం లేదు. అదే సమయంలో ఏదో దైవశక్తి వల్లే ఇలా జరిగిందని అంటున్నారు. ఇలా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. మంటల్లో గర్భగుడి మొత్తం దగ్ధమైంది. అక్కడ ఉన్న వస్తువులు, పూజ సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దేవుడి బట్టలు కాలిపోయాయి. ఇది ప్రమాదమా? లేక ఎవరైనా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారా అనేది స్పష్టం కాలేదు. ఎవరైనా కావాలనే నిప్పంటించారా? లేక దీపాల వల్ల మంటలు వ్యాపించాయా? ఇది తేలలేదు.ఒక్క హనుమంతుడి విగ్రహం మంటల్లో చిక్కుకుపోయిందని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అంజన్న విగ్రహం దగ్ధం చేయడం గ్రామానికి అశుభసూచకమని ఆందోళన వ్యక్తం చేశారుఎవరైనా దుండగులు ఆలయంలోకి ప్రవేశించి.. ఈ ఘటనకు పాల్పడ్డారా.. లేదా అనుకోకుండా ఈ ప్రమాదం జరిగిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హనుమంతుడి విగ్రహం దగ్గర నిత్యం గరుడ దీపం వెలుగుతూనే ఉంటుంది. అయితే.. నూనె ఏమైనా కారటం వల్ల మంట చెలరేగటమో.. లేదా అగర్‌బత్తీల లాంటి వాటి నుంచి నిప్పురవ్వలు పడటమో.. గాలికి ఏదైనా కొట్టుకొచ్చి అంటుకోవటమో జరిగి ఉంటుందని.. ఆ మంట కాస్త విగ్రహానికి అంటుకుని ఉంటుందన్న చర్చ కూడా జరుగుతోంది. అయితే.. ఎలాగూ హనుమంతుడికి నిత్యం చందనాభిషేకం ఎలాగూ చేస్తుంటారు కాబట్టి.. చందనం, నూనె మిశ్రమాన్నే విగ్రహానికి పట్టిస్తుండటం వల్ల మంటలు అంటుకోగానే ఒక్కసారిగా అగ్ని కీలలు ఎగిసిపడి పూర్తిగా వ్యాపించి ఉంటాయన్న రకరకాల చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే.. ఇప్పటికే ఈ ఘటనపై పోలీసులకు గ్రామస్థులు ఫిర్యాదు చేయటంతో.. కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉంటే.. మహిమ గల ఆలయంలో హనుమంతుడి విగ్రహం మొత్తానికి మంటలు అంటుకోవటం తీవ్ర అపశ్రుతిగా గ్రామస్థులు భావిస్తున్నారు.. కాగా, ఈ ఘటనపై గ్రామస్తులు, ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.హనుమాన్ విగ్రహాన్ని మంటల్లో దహనం చేయడం ఊరికి అశుభమని కాదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనల వల్ల గ్రామ ప్రజలు నష్టపోయే అవకాశం ఉంది. అగ్ని ప్రమాదంపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794